IndiaFirst LIFE INSURANCE

**Publication: Varthamandali** **Date: Sunday, 21st December, 2014**

**Edition: Vijayawada**

# విద్యార్థుల్లో సృజనాత్మకతను ఆవిష్కరిస్తున్న ఇండియా ఫస్ట్‌లైన్ ఇన్సూరెన్స్

(వార్తామండలి విలేఖరి)

**విజయవాడ:** వినూత్న ఆలోచనలతో కూడిన విద్యార్థుల సృజనాత్మక సామర్థ్యాన్ని వెలికి తీసేందుకు ఇండియాఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ హ్యాపీ ఇండియా అనే కార్యక్రమం ద్వారా కృషి చేస్తోందని ఇండియాఫస్ట్ నేషనల్ హెడ్ శ్రీ సతీష్ బాబు పేర్కొన్నారు. విజయవాడ ఒన్‌టౌన్ ఆర్.ఆర్. వీధిలోని ఆంధ్రాబ్యాంకు జోనల్ కార్యాలయం ఆవరణలో రెండవ దశ హ్యాపీ ఇండియా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణ నలంద, రవీంద్రభారతీ, వి.యస్. సెయింట్ జోన్ స్కూళ్ళనుంచి 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నాడు. శ్రీ సతీష్ బాబు మాట్లాడుతూ ఆంధ్రాబ్యాంకు, బ్యాంకు ఆఫ్ బరోడాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయన్నారు. దేశవ్యాప్తంగా 15 నగరాలతో పాటుగా విజయవాడలో ఈ కార్యక్రమం శని, ఆదివారాలలో కొనసాగుతుందన్నారు. విజయవాడ, పరిసరాల నుంచి అనేకమంది విద్యార్థులు ఈ పోటీలకు ఎంపికైనారన్నారు.

ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థుల నుంచి వారి వినూత్న ఆలోచనలు, పరిష్కారాలను స్వీకరించి వారిని డిసెంబరు 22 వరకు దేశవ్యాప్తంగా 25 ఆలోచనా టీంలను ఎన్నిక చేయడం జరుగుతుంది. ఈ 25 ఆలోచనా బృందాలకు 25 వేల రూపాయల చొప్పున నగదు బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రాబ్యాంకు డి.జి.ఎం జి.యస్.వి. కృష్ణారావు, ఎ.జి.యం.లు యన్.యస్.యన్ రెడ్డి, జీవన్ ప్రకాష్, ఇండియాఫస్ట్ యూనిట్ హెడ్ ఉమ శంకర్, గ్రూప్ హెడ్ సాయిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

A Joint Venture of Bank of Baroda Legal & General Andhra Bank